



జ్ఞాన యోగం


విచారణ

బ్రహ్మ విద్యా వైభవము









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120035596

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!


మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీః

బ్రహ్మవిద్యావైభవము



౧. సత్యమేవ జయతే

★

భారతీసంప్రదాయ సార్వభౌమ

జగద్గురు శ్రీకల్యాణానందభారతీమహాంతాచార్యస్వాములవారు.

★

శ్రీ విద్యాశంకరభవనము, గర్తపురి.

చైత్ర శుక్ల పౌర్ణమి.

1950.

శ్రీ

బ్రహ్మ విద్యా వైభవము

నారాయణ సమారంభాం విద్యాశంకర మధ్యమామ్ ।
శ్రీబోధానంద పర్యన్తాం వందే గురుపరంపరామ్ ॥

---

౧. "సత్యమేవ జయతే"

భారతీ సంప్రదాయ సార్వభౌమ జగద్గురు శ్రీకల్యాణానంద భారతీ మహాంతాచార్య స్వాములవారు, గర్తపురి.

★

భారతీయులమగు మనము స్వస్తి శ్రీ విరోధినామ సంవత్సర మాఘ శుక్లాష్టమీ గురువారము ది 26-1-1950 భీష్మాష్టమి యను పవిత్రదినమున నుదయము పదిగంటల పదినిముసములకు నన్నగా కుంభలగ్నమున, సావరిన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ Sovereign Democratic Republic అను గౌరవ నామముతో సర్వతంత్ర స్వతంత్రపూరితమగు "భారత సంస్థానమును" సంస్థాపనము చేసియున్నారము.

ఇట్టి సర్వతంత్ర స్వతంత్ర పూరితమగు భారత సంస్థాన మున సకల వేద శిరోవతంసమును సకల వేద సారభూతమును పరమ పవిత్రము నగు వేదమాతయొక్క "సత్యమేవ జయతే" యను హితోపదేశమును భారతీయులమగు మనమందరమును నిత్యమగు నాదర్శముగా గ్రహించి యట్టి వేదమాత యుపదేశించిన సత్యరథమును బవిత్రతమంబగు ధ్వజముగా నాశ్రయించి భారత సంస్థానమంతటను నెలకొల్పియున్నారము. ఇట్లు నెలకొల్పుటయందు మనకుఁగల పరమ తాత్పర్యమేమన, వేద మాత దనప్రియపుత్రులగు భారతీయులు నిరంతరమట్టి భావ ముతోఁ దమజీవితములనుబవిత్రములుగఁజేసికొనుచు డామైహి కాముష్మిక నిశ్శ్రేయసముల నప్రతిహతముగఁ బొందుటయే కాక ఘుల్లోకములందును భారతీయౌన్నత్యము జగజ్జేగీయ మానముగఁ బ్రకాశించుచుండునటులఁ దమజీవితముల ధార వోసి సర్వవిధముల వ్యవహరించుటయే యని ప్రత్యేకముగాఁ జెప్ప నవసరములేదు.

మనచేఁ బ్రకృతమున నిత్యమగు నాదర్శముగా గ్రహింపఁ బడిన వేదమాత యొక్క మహోపదేశము– "సత్యమేవ జయతే" యను మహావాక్యమును బవిత్రముగా గ్రహింపఁ బడిన సత్యరథమును సకలవేద శిరోవతంసమగు ముండకో పనిషత్తునం దుపదేశింపఁబడియున్నదనుట యొక వింత యెంత మాత్రమునుగాదు.

"సత్యమేవ జయతే" యను మహావాక్యము ముండ కోపనిషత్తునందలి మూఁడవముండకము ప్రథమఖండమునందు

నాఱవమంత్రమునందు మొట్టమొదటి వాక్యముగా వినవచ్చుచున్నది. అట్టి మంత్రమెద్దియన:— "సత్యమేవ జయతే నానృతం సత్యేన పన్థా వితతో దేవయానః । యేనాక్రమన్త్యృషయో హ్యాప్తకామా యత్ర తత్సత్యస్య పరమంనిధాన"మ్మని ॥

ఇఁక సత్యరథమన్ననో రెండవముండకము రెండవ ఖండమున నాఱవమంత్రము నందు మొదటి వాక్యముచే నుపదేశింపఁబడుచున్నది. ఎట్టులన— "అరా ఇవరథనాభౌ సంహతా యత్రనాడ్యః స ఏషోఽన్తశ్చరతే బహుధా జాయమానః । ఓమి త్యేవం ధ్యాయథ ఆత్మానం స్వస్తివః పారాయ తమసః పరస్తా"త్తని—

ఇట్లు నిత్యాదర్శ ప్రబోధకముగ — "సత్యమేవ జయతే" యను మహావాక్యమును, పవిత్రధ్వజముగ సత్యరథము నాశ్రయించుటచే సకల వేద శిరస్సులందును మకుటముగాఁ బ్రకాశించుచున్న ముండకోపనిషత్తును భారతీయులకుఁ బ్రమాణ రాజముగాఁ బ్రదర్శించుచు నట్టియుపనిషన్మాతయొక్క మహోపదేశమును భారతీయులెల్లరును పరమ ప్రమాణముగాఁగ ఐహికాముష్మిక నిశ్శ్రేయసములను యథాధికారము బొంది తమ జీవితములను సార్థకము జేసి భారతీయౌన్నత్యము ముల్లోకములందును భారతీయులెల్లరును ప్రకాశింపఁ జేయుదురు గాక! యను మహాశయముతో భారతసంస్థాన మీరెండిటిని భారతీయుల శ్రోత్రపథమునందును చక్షుఃపథమునందు నుండునట్లు సంస్థాపనముఁ జేసినట్లు నెల్లరును సుకరముగ గ్రహింపఁగల్గిన

విషయమే. కావున నీమహావాక్యము యొక్కయు, ధ్వజము యొక్కయు నర్థము సర్వజనులకు సుగమముగాఁగ ముండకోపని షత్తాత్పర్యము నిచట ప్రప్రథమమున సంక్షేపముగ వ్యాఖ్యాన మును జేయుచున్నారము. భారతీయులెల్లరును ప్రబోజన మును గనియెదరుగాక !

— ముండకోపనిషత్తాత్పర్యము —

అతిశయము:— కలిద్వాపర సంధియందు భారత సంస్థానమును నభివృద్ధినొందించిన భారతీసంప్రదాయ సార్వ భౌమ శ్రీకృష్ణద్వైపాయన వేదవ్యాసభగవానులు భారత సంస్థానా భ్యుచ్ఛ్రయము నుద్దేశించి ప్రస్థానత్రయమను పేరఁ బఱగు గ్రంథరాజములఁ బరమ ప్రమాణములుగా శాసించి యట్టి ప్రస్థానత్రయమును నవిచ్ఛిన్న పారంపర్యక్రమమున నధీతి బోధాచరణంబులచే భారతీయు లాశ్రయించునట్లను శాసన మును గావించియున్నారలు.

అట్టిప్రస్థానత్రయము-శ్రుతిప్రస్థానము, స్మృతిప్రస్థానము సూత్రప్రస్థానమను సార్థకనామముచే నాటంగోలె నేటివఱకును ప్రకాశించుచునేయున్నది. అందుశ్రుతి ప్రస్థానమనిన-ఋగ్వేద మునకుఁజెందిన నైతరేయోపనిషత్తు. యజుర్వేదమునకుఁజెందినట్టి ఈశ కఠ తైత్తిరి బృహదారణ్యక శ్వేతాశ్వతరములనెడి యైదుప నిషత్తులు, సామవేదమునకుఁజెందిన కేన ఛాందోగ్యములను రెండుపనిషత్తులు, అథర్వవేదమునకుఁజెందిన ముండక ప్రశ్న

మాండూక్య నృసింహతాపినులను నాలుగుపనిషత్తులును - అను పన్నెండుపనిషత్తులు.

స్మృతిప్రస్థానమున మనుస్మృతియు భగవద్గీతయునను రెండును, సూత్రప్రస్థానమున జైమినీయమగు ధర్మమీమాంసా శాస్త్రము, శ్రీకృష్ణద్వైపాయన వేదవ్యాస భగవత్ప్రణీతమగు వేదాన్తమీమాంసాశాస్త్రమును. ఇట్టి పదునాఱు గ్రంథరాజములందును మనుస్మృతి ధర్మమీమాంసయను రెంటికిఁ దక్క తదితరములగు పదునాలుగు గ్రంథములకును శ్రీ విద్యాశంకరభగవత్పాదు లప్రతిహతమగు భాష్యము లనెడి వ్యాఖ్యానములను వ్రాసియున్నారు. అట్టి భాష్యములతోపాటు పై ప్రస్థానత్రయము భారతభూమియందు నెలకొల్పుటయే భారతీ సంప్రదాయమునకుఁ బరమపవిత్రమగు విధి. ఇట్టి ప్రస్థానత్రయంబునందు నథర్వశాఖకుఁ జెందిన ముండక ప్రశ్న మాండూక్యములనెడి యుపనిషత్త్రియమును నగ్రగణ్యముగ నలరారుచున్నది. అందు ముండకము మూలగ్రంథము. ప్రశ్నము తద్వ్యాఖ్యానము. మాండూక్యము తత్సారభూతమగు రహస్యవిశేషము. ముండకమన్నచో సకలవేదసమధిగతమును రహస్యమునగు విశేషమునంతను సమగ్రముగను సంక్షేపముగను సింహగర్జనముతో నుపదేశించుచున్నది.

పేరు:- ఈ యుపనిషత్తునకు ముండకమను నామమీ యుపనిషత్తు నధ్యయనముఁ జేయునపు డధ్యేతలవశ్యమాచరింప వలసిన శిరోవ్రతము ననుసరించి కలిగిన పేరు. ఏతద్విశేష మీ

యుపనిషత్తునందలి యుపాంత్యశ్లోకముచే నిట్లు ప్రదర్శింపఁబడి యున్నది.

"తదేత దృచాభ్యుక్తమ్ – క్రియావన్తః శ్రోత్రియా బ్రహ్మనిష్ఠాః స్వయం జుహ్వత ఏకర్షిం శ్రద్ధయన్తః। తేషా మేవైతాం బ్రహ్మవిద్యాం వదేత శిరోవ్రతం విధివద్యైస్తు చీర్ణ"మ్మని ॥ముం॥ 3।౨।౧౦

ఏతద్విషయమే యంత్యశ్లోకముచేఁగూడఁ బ్రదర్శింపఁ బడుచున్నది.

"తదేతత్సత్యమృషి రఙ్గిరాః పురోవాచ నైతదచీర్ణ వ్రతోఽధీతే నమః పరమ ఋషిభ్యో నమః పరమఋషిభ్యః" యని.

శిరోవ్రతమ్మన శిరస్సునందు నగ్నిని ధరించునట్టి లక్షణముగల వ్రతము. ఇయ్యది ఆథర్వణులయొక్క వేదవ్రతము లందుఁ దెలియవచ్చెడిని. ఇంక నుపనిషత్తను శబ్దము విషయము ప్రయోజనమును వ్యక్తీకరించునట్టి విశేషపదము. అద్దానికి బ్రహ్మవిద్యయని యర్థము. ఈ శబ్దార్థవిశేషము 'ఉపని' అను నుపసర్గములు పూర్వముగాఁగల 'షద్ల' ధాత్వర్థము వలనఁ దెలియవచ్చెడిని. ఏతద్విషయమంతయు గ్రంథస్థవిషయ విజ్ఞానమువలనఁ దెలియవచ్చెడిని. కావున సంక్షేపముగ గ్రంథస్థ విశేషము ప్రదర్శింపఁబడుచున్నది.

మొదటి ముండకము మొదటి ఖండము మంత్రములు తొమ్మిది.

1. బ్రహ్మవిద్యా సంప్రదాయము:— ఉపనిషత్తునిన బ్రహ్మవిద్యయని చెప్పఁబడియె. విద్య యనునది పురుషులనాశ్రయించి యుండెడిదిగాని వేరొకవిధమునఁ దెలియవచ్చెడి దెంతమాత్రమును గాదు. కావున బ్రహ్మవిద్యకు నిదానమగు బ్రహ్మవిద్యాసంప్రదాయము మొట్టమొదటి మూఁడుశ్లోకముల చేతను దిఙ్మాత్రముగఁ బ్రదర్శింపఁబడినది.—

"బ్రహ్మా దేవానాం ప్రథమః సంబభూవ విశ్వస్యకర్తా భువనస్య గోప్తా। స బ్రహ్మవిద్యాం సర్వవిద్యాప్రతిష్ఠా మథర్వాయ జ్యేష్ఠపుత్రాయ ప్రాహ ॥౧॥

అథర్వణే యాం ప్రవదేత బ్రహ్మాఽథర్వాతాం పురోవాచాఙ్గిరే బ్రహ్మవిద్యామ్। స భారద్వాజాయ సత్యవహాయ ప్రాహభారద్వాజోఽఙ్గిరసే పరావరామ్ ॥౨॥

శౌనకోహవై మహాశాలోఽఙ్గిరసం విధివదుపసన్నః పప్రచ్ఛకస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతీతి ॥

విశ్వమునకు సృష్టికర్తయు సృజింపఁబడిన భువనమునకుఁ బరిపాలకుఁడును సకలదేవతలలో నగ్రగణ్యుఁడునగు బ్రహ్మ సృష్ట్యాదియందు సరస్వతి దృషద్వతి యను దేవనదుల యన్తరమగు బ్రహ్మావర్తమనెడి దేవనిర్మితదేశమునందు తెల్లగా మూర్తీభావమునొందెను. మూర్తీభావమును జెందిన బ్రహ్మ మహోదారబుద్ధిగలుగఁ బ్రజాకాముఁడై "బహుస్యాం ప్రజాయేయ" యని సంకల్పము గావించి మహామహులగు మానస పుత్రులను బలువురను సృజించెను. అట్లు సృజింపఁబడినపుత్రుల

యొక్క యభ్యుచ్ఛ్రయమునకై మహాదానములలో నగ్రగణ్యమగు బ్రహ్మవిద్యాదానమును గావించెను. బ్రహ్మవిద్య యన్ననో సర్వవిద్యలకును బ్రతిష్ఠయన మూలాధారము నిదానభూతము. అట్లు బ్రహ్మవిద్యాదానమును గ్రహించినవారలలో నొక డథర్వణుఁ డనువాఁడు. అథర్వణుఁ డిచట జ్యేష్ఠపుత్రునిగాఁ జెప్పఁబడుటకుఁ దగుకారణము మొట్టమొదట జనించినమానసపుత్రు లందరును జ్యేష్ఠులే యనంబడుదురు. అట్టివారలలో నితరులకుంబోలె జ్యేష్ఠకనిష్ఠత్వ విచారమునకుఁ బ్రసక్తిలేమి నందరును జ్యేష్ఠులేయని ప్రసంగవశమునఁ జెప్పఁబడుదురు. అట్టి సందర్భముచే నిచట నథర్వణుఁడు జ్యేష్ఠపుత్రుడని పేర్కొనఁ బడియున్నవాఁడు ॥౧॥

ఇటులనే పదిమంది ప్రజాపతులను సృజించినట్లు మనువు నిర్వచించియున్నాఁడు—

"అహం ప్రజాః సిసృక్షుస్తు తపస్తప్త్వా సుదుశ్చరమ్ ।
పతీన్ప్రజానా మసృజం మహర్షీనాదితో దశ ॥
మరీచ మత్ర్యఙ్గిరసౌ పులస్త్యం పులహంక్రతుమ్ ।
ప్రచేతసం వసిష్ఠంచ భృగుం నారదమేవచ ॥ యని

ఏతద్విషయమే శ్రీకృష్ణభగవానులచే నిట్లు నిర్వచింపఁ బడియున్నది.

"సహయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వ మేషవో స్త్విష్టకామ ధుక్"ని—

ఏతద్విషయము సవిస్తరముగా మనుస్మృతి యందలి మొదటి యధ్యాయమున "ఆసీదిదం తమోభూత మప్రజ్ఞాతమ

లక్షణ"మ్మను నైదవశ్లోకము మొదలు నూటనాల్గవ శ్లోకమ న్త
ముగాఁగల నూఱుశ్లోకములచే బ్రహ్మవిద్యా సంప్రదాయము
సవి స్తరముగ నిర్వచింపఁబడినది.

అథర్వణునికొఱకు నే బ్రహ్మవిద్యను బ్రహ్మప్రవచనమును
గావించెనో యట్టి బ్రహ్మవిద్యను నథర్వణుఁడు పూర్వ మఙ్గి
కొఱకు నుపదేశము చేసెను. అట్టి యఙ్గి భరద్వాజగోత్రుఁడగు
సత్యవహునికొఱకుఁ జెప్పెను. భారద్వాజుఁడగు సత్యవహుఁ
డన్ననో పరంపరాక్రమమునఁ బ్రాప్తమైనట్టియు సర్వవిద్యలకు
నిదానభూతమైనట్టియుఁ బరావరమగు బ్రహ్మవిద్య నఙ్గిరసుని
కొఱకుఁ బ్రవచనమును జేసెను ॥ ౨

ఇట్లుండ నొకనాడు శునకుని పుత్రుఁడును మహాగృహ
స్థుఁడునగు శౌనకుఁడను మహానుభావుఁడు విధిస్పష్ట విధానముస
నఙ్గిరసుని సమీపమునకు బోయి నాష్టాఙ్గ వన్దన మాచరించి
యిట్లుప్రశ్నించెను.—

"కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి" యని
షడ్గుణైశ్వర్య సంపన్నుఁడవగు నో మహానుభావా! ఎయ్యది దెలి
యఁబడుటయందు నీ పరిదృశ్యమానమగు సర్వమును దెలియఁ
బడినదగునో యద్దాని ననుగ్రహింపుమని. ॥3

అట్లుప్రశ్నింప—శౌనకుని కొఱకు నఙ్గిరసుఁడు బ్రహ్మ
విద్య నుపదేశించినట్లు – "తస్మైస హోవాచ" యని చెప్పఁబడు
చున్నది. అట్లు అంగిరసుఁడుప దేశించిన బ్రహ్మవిద్యయే ముండ
కోపనిష త్తనియు, నట్టి బ్రహ్మవిద్యయందలి యుపదేశవాక్యమే

యీ "సత్యమేవ జయతే" యను మహావాక్యమనియు, దానం జేసి ఈ వాక్యాతిశయము నిరతిశయమనియు సర్వవిధములం జెప్పనగును.

ఇచ్చట భారతీయులెల్లరును లెస్సగం దెలిసికొను విశేష మొండుగలదు. అద్దియన — ముండకోపనిషత్తునందు బ్రహ్మము మొదలుకొని శౌనకుని వఱకును మాత్రము బ్రహ్మ విద్యా సంప్రదాయము నిర్వచింపంబడియున్నది. ఇటులనే వేద ప్రకరణములందు నచ్చటచ్చట బ్రహ్మవిద్యా వంశములు పేర్కొనంబడియున్నవి. అవియన్నియు నొక్కొక చోట నాగి పోయినట్లు వినవచ్చుచున్నవిగదా! నేటివఱకు నవిచ్ఛిన్న పారంపర్యక్రమమున బ్రహ్మవిద్యా సంప్రదాయ మభివృద్ధి నొందుచున్నదా? అద్దాని నెటం దెలియనగునని నచోం జెప్పంబడు చున్నది. ఎచ్చటెచ్చట సంప్రదాయము లేయేక్రమమున వినవచ్చుచున్నను భారతవర్షమునకుం బవిత్రత నొందించు భారతీసంప్రదాయ మగ్రగణ్యముగ నలరారుచు నవిచ్ఛిన్న ముగ సృష్ట్యాదినుండి నేంటివఱకు నభ్యుచ్చయము నొందు చున్నటుల సుప్రసిద్ధమే. ఇట్టి భారతీసంప్రదాయమును గూర్చి విష్ణుపురాణమునందుం బరాశరమహర్షి భారతవర్ష స్వరూప కథనమునందిట్లు నిర్వచించియున్నారలు.—

"ఉత్తరం యత్సముద్రస్య హిమాద్రేశ్చైవ దక్షిణమ్।
వర్షం తద్భారతం నామ భారతీ యత్రసంతతీ" యని

ఇట్టి భారతీసంతతి (శ్రీ) విద్యాశంకర భగవత్పాదుల వఱకు పవిత్రముగను సంక్షేపముగను నిరంతరము బ్రహ్మజిజ్ఞా

సువులచే భారతవర్షంబున నెల్లదిశలందును సంస్మరింపఁబడు చుండుట యెల్లరకును దెలిసినవిషయమే. అట్లు సంస్మరింపఁ బడుచుండు శ్లోకవిశేషమిట్లు పరగుచున్నది.

"నారాయణం పద్మభువంవసిష్ఠం శక్తించ తత్పుత్రపరాశరంచ
వ్యాసం శుకంగౌడపాదం మహాన్తం గోవిందయోగీంద్ర
మథాస్యశిష్యం
శ్రీ శంకరాచార్య మథాస్యపద్మపాదంచ హస్తామలకంచ
శిష్యం
తంత్రోటకం వార్త్తికకారమన్యా నస్మద్గురూన్సంతత
మానతోస్మి" యని—

ఈ భారతీసంతతి యన్ననో భారతవర్షమున శ్రీమన్నారాయణునితోఁ బ్రారంభమై వేదవ్యాస శ్రీకృష్ణద్వైపాయనులచేఁ గలిద్వాపరసంధియందు నభివృద్ధినొందిపఁబడి శ్రీవిద్యాశంకర భగవత్పాదులచే లెస్సగా స్థాపింపఁబడినట్టియును శ్రీవిద్యాశంకర విద్యారణ్యులవారిచే మఱల నుద్దీపితమైనట్టియుఁ బ్రకృతమున జగద్గురు శ్రీకల్యాణానందభారతీమహాంతాచార్యస్వాములవారియందును దత్కరకమలసంజాతజగద్గురు శ్రీ సదాశివానంద భారతీస్వాములవారి యందును సర్వవిధముల నిలచియున్నట్టియు బరమహంస పరివ్రాజకాచార్యవర్య సంప్రదాయము. ఇట్టి సంప్రదాయాతిశయమును స్ఫురింపఁజేయుటకే ఈ "సత్యమేవ జయతే" యను మహావాక్యము భారతసంస్థానమునకు నిత్యమగు నాదర్శముగా నెలకొల్పఁబడినదనుటకు నించుకేనియు సందియము లేదు. అట్టి పరమానందముతో బవిత్రమగు భారతీ

సంప్రదాయము నిట దిఙ్మాత్రముగఁ బ్రదర్శింపుచున్నారము.

భారతీ సంప్రదాయమునకు మూలపురుషునిఁ గూర్చి మనుస్మృతి యిట్లు పల్కుచున్నది.

"ఆపోనారా ఇతిప్రోక్తా ఆపోవైనరసూనవః।
తాయ దస్యాయనం పూర్వం తేన నారాయణః స్మృతః
యత్తత్కారణ మవ్యక్తం నిత్యంసదసదాత్మకమ్।
తద్విసృష్టః సపురుషోలోకే బ్రహ్మేతి కీర్త్యతే॥ యని.

భారతీసంప్రదాయమునకు మూలపురుషుఁడు

శ్రీ మ దా ది నా రా య ణుఁ డు

|

సర్వలోకపితామహుఁడగు బ్రహ్మ

|

వసిష్ఠుఁడు

|

శక్తి

|

పరాశరుఁడు

|

శ్రీ వేదవ్యాస శ్రీకృష్ణద్వైపాయన భారతి

|

శ్రీశుకులు

|

శ్రీ గౌడపాదాచార్యులు

|

శ్రీగోవింద భగవత్పాదాచార్యులు

|

కలి ౨౫౭౩ శ్రీవిద్యాశంకర భగవత్పాద భారతి క్రీ. పూ. 509

|

శ్రీ సురేశ్వర భారతి క్రీ. పూ. 483

|

శ్రీ విద్యాశంకర విద్యారణ్య భారతి

1. శృంగేరి శ్రీవిరూపాక్ష శ్రీపీఠాధీశ్వరులు క్రీ. వె. 1336–1386

|

32. శ్రీ ఉద్దండ భారతి క్రీ. వె. 1794

|

35. శ్రీఅభినవోద్దండ బోధానంద విద్యాశంకరభారతి ,, 1825

|

39. శ్రీవిద్యాశంకర నృసింహభారతి (ఉద్దండభారతి)1878–1896

|

40. శ్రీ విద్యానృసింహశంకర భారతి ,, 1896–1906

|

41. జగద్గురు శ్రీబోధానంద భారతి 1906–1923

|

42. జగద్గురు శ్రీకల్యాణానంద భారతి 1907–

శ్రీ విద్యాశంకర భవనము, గర్తపురి.

|

43. జగద్గురు శ్రీ సదాశివానంద భారతి 1947–

శ్రీ సదనమ్, గర్తపురి.

బ్రహ్మవిద్య:— మహాశాలుఁడగు శౌనకుఁడు విధిదృష్ట విధానంబున నఙ్గిరసుని కడకుఁబోయి ప్రార్థింప నాయఙ్గిరసుఁడు శౌనకునికొఱకు బ్రహ్మవిద్యోపదేశమును సూత్రప్రాయంబుగ నిట్లు చేసెను.—

"ద్వే విద్యే వేదితవ్యే ఇతిహస్మ యద్బ్రహ్మవిదో వదన్తి
పరా చైవాపరా చ"-

అంగీరసుఁడు దాఁ జేయుచున్న యుపదేశము స్వకపోల కల్పిత విశేషమును స్వాభీష్టనిర్వాహణమునకై సమయోచితముగ నెద్దియో యొక విధమునఁ బల్కినట్టి వంచకోక్తులెంత మాత్రమునుగాక దనకు నవిచ్ఛిన్నపారంపర్యక్రమమున జగత్కర్తయును జగత్పరిపాలకుఁడునగు బ్రహ్మముఖము నుండి పురుషనిశ్వాసమట్లు అప్రయత్నముగా వెలువడినట్టియును బ్రహ్మవిత్తులెల్లరును నప్రతిహతముగను నకలంకముగను నధీతిబోధాచరణములచేఁ బ్రబోధమును గావించునట్టియుఁ విద్యావిశేషమే యను నతిశయముతో- "హస్మ యద్బ్రహ్మవిదో వదన్తి"యని విద్యావైభవమును సంకీర్తనమును జేసియున్నాఁడు. ఉపదేశ విశేషమేమన నైహికాముష్మిక నిశ్శ్రేయసముల నందగోరు సర్వవిజ్ఞానకాముఁడవశ్యము పరావిద్య యపరావిద్య యని ప్రసిద్ధిఁగాంచిన రెండువిద్యలను నవశ్యము దెలిసికొని తీరవలయునని. ఇచట పరావిద్యయన జ్ఞాననిష్ఠ యనియును, అపరావిద్యయనఁ గర్మనిష్ఠయనియు బ్రహ్మవాదుల యభిప్రాయము. ఏతద్విషయమునే శ్రీకృష్ణభగవానులు—

"లోకేస్మిన్ ద్వివిధా నిష్ఠా పురా ప్రోక్తా మయానఘ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం కర్మయోగేన యోగినామ్"ని
నిర్వచించియున్నారలు- కర్మనిష్ఠయన నాలుగు వేదములందును మంత్ర బ్రాహ్మణములచే నుపదేశింపఁబడిన నిత్యనైమిత్తిక కామ్యకర్మ విశేషములును శాంతికపౌష్టికకర్మ విశేషములునని

యభిప్రాయము. జ్ఞాననిష్ఠయన నుపనిషత్తులచే నుపదేశింపఁబడు సర్వకర్మ సంన్యాసపూర్వక బ్రహ్మనిష్ఠయనియు నభిప్రాయము. ఇట్టి యభిప్రాయము సువ్యక్తముగాఁగ నఙ్గిరసుఁడు—

"తత్రాపరా ఋగ్వేదో యజుర్వేదః సామవేదో౽థర్వవేదః శిక్షాకల్పో వ్యాకరణం నిరుక్తం ఛన్దో జ్యోతిషమితి । అథపరాయయా తదక్షర మధిగమ్యతే" యని యుపదేశించెను.—

ఇట్లుపదేశించి సర్వోపనిషత్ప్రతి పాద్యమగు నక్షర స్వరూపమును పైనాలుగుశ్లోకములచే నతిగంభీరముగ నుపదేశించెను. ఇయ్యది మొదటి ఖండమునందలి విషయము. ఇఁక రెండవఖండము నందన్ననో "సత్యమేవ జయతే" యని విశ్లేషించి చెప్పఁబడిన మహోపదేశమునందలి సత్యశబ్దార్థమును వివరించుచున్నాఁడు— అందు మొదటిమంత్రమిట్లు సింహగర్జనముతోఁ జెప్పఁబడుచున్నది.—

"తదేతత్సత్యం మన్త్రేషు కర్మాణి కవయో యాన్యపశ్యంస్తాని త్రేతాయాం బహుధా సంతతాని । తాన్యాచరథ నియతం సత్యకామా ఏష వః పన్థాః సుకృతస్య లోకే" యని.

"సత్యమేవ జయతే" యను మహావాక్యమును నిత్యమగు నాదర్శముగా శిరసావహించిన భారతీయులమగు మనలను అఙ్గిరసుఁ డిట్లు చేయియెత్తి సింహగర్జనముతో శాసించుచున్నాఁడనియే సర్వవిధముల మనము గ్రహింపవలయును. ఏమనిశాసించుచున్నాఁడనిన—తదేతత్సత్యం ఆ యీ సుప్రసిద్ధమగు సత్యమన నిదియే; ఎయ్యది? కవయః—విద్వాంసులగు బ్రహ్మవాదులు

త్రేతాయాం - ఋగ్యజుస్సామ లక్షణమగు వేదరాశియందలి, మంత్రేషు - మంత్రములందు, బహుధా-నానాప్రకారములుగా సంతతాని - వ్యాపించియుండు, యాని కర్మాణి-ఏకర్మములను, అపశ్యన్-కనిపెట్టిరో, తాని-ఆకర్మములే సత్యమనునది, సత్యకామాః - సత్యమునే నిరంతరముగ నభీష్టముగఁ గోరునట్టి మహానుభావులారా! తాని - అట్టి సత్యమనెడి కర్మములను, నియతం - తప్పక, ఆచరథ-ఆచరింపుడు. ఏషః-ఇట్టి కర్మాచరణమే, వః - మీకు, లోకే-ఈలోకమునందు, సుకృతస్య-పుణ్యకర్మసంబంధమైన, పన్థాః - మార్గము అనఁగా వేదములందు నుపదేశింపఁబడిన కర్మములే సత్యశబ్దవాచ్యములు. అవ్వానిని నియతముగ నాచరించుటయే సత్యకామునికి లక్షణమని తాత్పర్యము.॥ ౧-౨-౧.

ఇట్లు సత్యకాములు సత్యమనెడి కర్మముల నాచరింపవలయునని విధించి యట్టి కర్మములయందు నవశ్యకర్తవ్యములనువాని నాచరింపకపోయినచోఁ గల్గు ననర్థమును, ఆచరించినచోఁగల్గు ఫలవిశేషమును నుత్తరములగు తొమ్మిదిశ్లోకములచే నిర్వచింపఁబడుచున్నది.—

అట్లుప్రతిపాదింపఁబడిన కర్మవిశేషములేవియన—

1. త్రేతాగ్నిసంగ్రహము 2. నిత్యాగ్నిహోత్రము 3. దర్శ 4. పౌర్ణమాసము 5. చాతుర్మాస్యములు 6. ఆగ్రయణము 7. అతిథి పూజనము 8. వైశ్వదేవము 9. జ్యోతిష్టోమము 10. ఇష్టాపూర్తదత్తములును.

ఇట్టికర్మముల నియతముగ నాచరించుచుండుటయే సత్యమనెడు కర్మనిష్ఠ ఇదియే యపరావిద్య. కావున సత్యమన దెలిసి

కొనఁబడవలసిన రెండు విద్యలలోను పరావిద్యయని ముండకో పనిషన్మాత్ర ప్రబోధము గావించుచున్నట్లు సువ్యక్తమయ్యెడిని.

పరావిద్య:- ఇక పరావిద్యచేఁ బొందఁబడునని చెప్పఁ బడినట్టి యక్షరముకూడ సత్యమేయనియు నట్టి పరావిద్యా విషయమగు సత్యమగు నక్షరము నుపదేశము నొందుటకుఁదగు నధికారమును సంపాదింప దలఁచువాఁడేమి సేయవలయునను విశేషము పంద్రెండవ మంత్రముచే నిట్లుపదేశింపఁబడుచున్నది.

"పరీక్ష్య లోకాన్కర్మ చితాన్బ్రాహ్మణో నిర్వేదమా యాన్నాస్త్యకృతః కృతేన। తద్విజ్ఞానార్థం సగురు మేవాభి గచ్ఛేత్సమిత్పాణిః శ్రోత్రియంబ్రహ్మనిష్ఠమ్"॥ ముం౧-౨-౧౨.

బ్రాహ్మణుఁడు కర్మచే సంపాదింపఁబడు లోకములను తెస్సగఁ బరీక్షించి అకృతమనెడి మోక్షమెంత మాత్రమును గర్మచేఁబొందఁబడ నేరదని తెలిసికొని, - నిర్వేదమాయాత్ - తీవ్రమగు వైరాగ్యమును బొందవలయు ననగా సర్వకర్మ సంన్యాసమును గావింపవలయును. అట్లు సర్వకర్మ సంన్యాసము గావించిన బ్రాహ్మణుఁడు, తద్విజ్ఞానార్థం - అట్టి సత్యమనెడి యక్షరమును దెలిసికొనుటకు, సమిత్పాణిః - యథోచితమగు కానుకను జేతియందుఁబట్టుకొని, శ్రోత్రియం - వేద విహితజ్ఞానమునుకలిగి వేదవిహితమగు ననుష్ఠానము నాచరించు చున్నట్టి, బ్రహ్మనిష్ఠం - బ్రహ్మనిష్ఠయందుఁ బూర్ణుఁడైనట్టియు ననఁ బరమహంస పరివ్రాజకాచార్య వర్యుఁడైనట్టి, గురుం - గురువుసన్నిధికి, అభిగచ్ఛేత్ - ప్రార్థనాపురస్సరముగఁ బోవల యును. ఏతద్విషయమునే శ్రీకృష్ణభగవానులు— "తద్విద్ధి

ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా"యని యుపదేశించి యున్నా
రలు. అట్లు తీవ్రవైరాగ్యముతో సర్వకర్మసంన్యాసి సద్గురువు
కడకుఁబోయిన నచ్చట సద్గురు వేమిచేయును. అట్టి గురువు
వలనఁగల్గు ప్రయోజనమేమి యన నంతిమశ్లోకమగు పదు
మూఁడవ శ్లోకముచే నిట్లు చెప్పఁబడియున్నది.

"తస్మై స విద్వానుపసన్నాయ సమ్యక్ప్రశాన్తచిత్తాయ
శమాన్వితాయ। యేనాక్షరం పురుషం వేద సత్యం ప్రోవాచ తాం
తత్త్వతో బ్రహ్మవిద్యా"మ్మని ॥ముం॥ ౧-౨-౧౩.

అట్లు సమీపించినట్టియు, లెస్సగ ప్రశాన్తినిఁజెందిన
యంతఃకరణమును గలినట్టియు విద్యార్థికొఱకు, సవిద్వా౯
శ్రోత్రియుఁడగు బ్రహ్మనిష్ఠు డేపరావిద్యచే నక్షరమును
పురుషుఁడునగు సత్యమును దెలిసికొనునో యట్టి బ్రహ్మవిద్యను
బ్రహ్మభావముతోఁ బుష్కలముగ నుపదేశించును. ఇచ్చట
సత్యమైన నక్షరమగు బ్రహ్మమేయని యర్థము. ఏతదర్థమునే
"సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మ"యను తైత్తిరీయోపనిషత్తుకూడ
నుద్ఘోషించుచున్నది. భారతసంస్థానము "సత్యమేవ జయతే"
యను మహావాక్యమును నిత్యమగు నాదర్శముగ శిరసావహించి
ముండకోపనిషన్మాత యొక్క ప్రామాణ్యభావమును ప్రక
టించుటచే నట్టి ముండకోపనిషత్తునందుఁ బ్రదర్శింపఁబడిన
బ్రహ్మవిద్యా సంప్రదాయమున ననాద్యవిచ్ఛిన్న పరంపరాక్ర
మమును మూర్ధాభిషిక్తులమై భారతభూమియందు నప్రతిహత
మగు యశంబును గాంచుచున్న మాయొక్క జగద్గురుత్వమును
వెల్లడించి మాయందుఁగల స్వోపదేశాధికారమును ప్రచు

రించి భారతీయాౌన్నత్యమును సింహగర్జనముతో నీచతుస్సాగర పరివేష్టితంబగు పృథివియందుఁ బ్రకటించుచుండుటకు మే మపారమగు సత్యానందమును బొంది భారత సంస్థానాభ్యుచ్ఛ యము కొఱకు నిరంతరము నారాయణస్మరణంబులఁ జేయు చున్నారము. ఇయ్యది ప్రసంగానుప్రసక్తి — ప్రకృతము ననుస రింతము. ఇయ్యది ప్రథమముండకమునందలి ద్వితీయఖండ విశేషవిషయము. ఏదియన – సత్యమన పరాపరవిద్యలను ద్వైవిధ్యముతో నొప్పారు బ్రహ్మవిద్యయేకాని వేఱొండు ఎంతమాత్రమునుగాదు.

రెండవ ముండకము – మొదటి ఖండము – మొదటి ముండకమున రెండవ ఖండమునందలి యంతిమశ్లోకము – "యేనాక్షరం పురుషం వేద సత్యం ప్రోవాచ తాం తత్త్వతో బ్రహ్మవిద్యా"మని బ్రహ్మవిద్యకు విషయము సత్యమని చెప్పఁ బడియె. అట్టి సత్యస్వరూపమును బోధించుటకు రెండవ ముండ కము ప్రవర్తింపుచున్నది. అందుమూలశ్లోకము "తదేత త్సత్యం యథా సుదీప్తా త్పావకా ద్విస్ఫులిఙ్గాః సహస్రశః ప్రభవన్తే సరూపాః। తథాక్షరా ద్వివిధాఃసోమ్య భావాః ప్రజాయన్తే తత్రచైవాపి యన్తి" యని ॥ముం॥ ౨-౧-౧.

ఆయీసత్యమన నియ్యదియ – ఎయ్యదియన – లోక ములో లెస్సగాఁ బ్రకాశించుచుండిన యగ్నివలన వేలకొలది సమానరూపములుగల మిణుగురు లుద్భవించుచుండునో యటు లనే నక్షరమగు సత్యమువలన నానావిధములగు భావములు ప్రకృష్టముగఁ బుట్టుచుండును. అట్టి సత్యమునందే లయముఁ

జెందుచుండునని సత్యశబ్దార్థము సదృష్టాంతముగను, సంక్షేపము గను నుపదేశింపఁబడియున్నది. ఈ శ్లోకము మొదటి ముండకము యొక్క మొదటి ఖండమునందలి యేడవశ్లోకానువాదమే. అదెద్దియన—

"యథోర్ణనాభిః సృజతే గృహ్ణతే చ యథా పృథివ్యామోషధయః సంభవన్తి। యథా సతః పురుషాత్కేశలోమాని తథాఽక్షరాత్సంభవతీహ విశ్వమ్॥ (ముం. ౧-౧-౭)

ఇఁక నీశ్లోకానంతరము పరగు తొమ్మిది శ్లోకములు నీశ్లోకార్థ వివరణమే కాని వేఱొండుగాదు. ఇఁక రెండవ ఖండమన్ననో యట్టి సత్యమును దెలిసికొనుటకు దగు స్థానమును సాధనమును బోధింపఁ బ్రవర్తించుచున్నది. అందు మొదటి రెండుశ్లోకములును మూలశ్లోకములు. అవెవ్వియన— "ఆవిః సంనిహితం గుహాచరం నామ మహత్పదమత్రైతత్సమర్పితమ్। ఏజత్ప్రాణన్నిమిషచ్చ యదేతజ్జానథ సదసద్వరేణ్యం పరం విజ్ఞానాద్యద్వరిష్ఠం ప్రజానామ్ (ముం. ౨-౨-౧) యదర్చిమద్యదణుభ్యోఽణు చ యస్మింల్లోకా నిహితాలోకినశ్చ। తదేతదక్షరం బ్రహ్మ స ప్రాణస్తదు వాఙ్మనః। తదేతత్సత్యం తదమృతం తద్వేద్ధవ్యం సోమ్య విద్ధి" యని ॥ముం. ౨-౨-౨॥

ఇచ్చట నైదు చరణములుగలవు. అందు మొదటి నాలుగు చరణములును సత్యస్వరూపమును నట్టి సత్యము నన్వేషణమును జేయుస్థానమును బోధింపుచున్నవి. అట్టి నాలుగు చరణములచేతను సత్యమునే యుపదేశించి యద్దానిని "తదేతత్సత్యమ్మ"ని పూర్వమునందు వలెనే నిర్వచించి -

యయ్యదియే యమృతమనియు నయ్యదియు - "తద్వేదితవ్యమ్"- యనర్థము దెలిసికొనఁబడవలయుననియు, దానంజేసియద్దాని "సోమ్యవిద్ధి"యని శౌనకునకు నఙ్గిరసుఁడు విధించుచున్నాఁడు. దానంజేసి శౌనకుని స్థానమున నున్న భారతీయులనందరను శాసించుచున్నాఁడని యర్థము - పిమ్మట మూఁడుశ్లోకములచే "తద్వేదితవ్యమ్మ"ను విషయము నొక రూపకముతో బోధించి - జిజ్ఞాసువులకు సత్యస్వరూపము సుకరముగ బుద్ధికి గోచరమగు నట్లుపదేశింప నొక యుపమానపురస్సరముగ సత్యస్వరూపము నుపదేశించుచున్నాడు. అట్టి యుపమానమునందు దృష్టాంతముగ నొకచక్రమిట్లు ప్రదర్శింపఁబడియున్నది. —

"అరా ఇవ రథనాభౌ సంహతా యత్రనాడ్యః స ఏషోఽన్తశ్చరతే బహుధా జాయమాన"యని.

చక్రమన "భావవ్యంజకం రేఖా రూపమ్మ"ని చక్రకోవిదులు సెప్పుచున్నారు. ఇక్కడ సత్యభావవ్యంజకమగు రేఖారూపమునకు స్వరూపజ్ఞాపకమగు సంకేతము రథమని. కావున నిచట నుపదేశింపఁబడిన చక్రమునకు సత్యరథమని బ్రహ్మవాదుల యొక్క సంకేతము. ఇది యట్లుండ బృహదారణ్యకమున 'సత్యమే ధర్మము ధర్మమేసత్య'మని యొక యుపదేశమిట్లు గలదు.

"స నైవ వ్యభవత్తచ్ఛ్రేయోరూప మత్యసృజ్యత ధర్మం తదేతత్ క్షత్రస్య క్షత్రం యద్ధర్మస్తస్మాద్ధర్మాత్పరం నాస్త్యథో అబలీయాన్బలీయాంసమాశంసతే ధర్మేణ యథారాజ్ఞైవం యోవైసధర్మః సత్యంవై తత్తస్మాత్సత్యం వదన్తమాహుర్ధర్మం

వదతీతి ధర్మం వదన్తగ్ సత్యం వదతీత్యేతద్ధ్యే వైతదుభయం భవతి”యని (బృహ. ౧ । ౪ । ౧౪॥)

దానంజేసి యీచక్రమును ధర్మరథమనిగూడఁ జెప్ప నొప్పును. బృహదారణ్యకమందుఁగూడ సత్యము ముండకోపనిషత్తునందువలెనే యట్టి దృష్టాన్తముచేతనే యిట్లుపదేశింపఁబడి యున్నది.—

“స యథోర్ణనాభిస్తన్తునోచ్చరేద్యథాఽగ్నేః క్షుద్రా విస్ఫులిఙ్గా వ్యుచ్చరన్త్యేవమే వాస్మాదాత్మనః సర్వే ప్రాణాః సర్వే లోకాః సర్వే దేవాః సర్వాణి భూతాని వ్యుచ్చరన్తి తస్యోపనిషత్సత్యస్య సత్యమితి ప్రాణా వై సత్యం తేషామేష సత్యమ్”ని (బృహ॥ ౨ । ౧ । ౨౦)

అంతియకాదు. ఈసత్యరథము లేక ధర్మరథము బృహదారణ్యకమునందుఁగూడ నిట్లుపదేశింపఁబడియున్నది.—

“స వా అయమాత్మా సర్వేషాం భూతానామధిపతిః సర్వేషాం భూతానాగ్ రాజా తద్యథా రథనాభౌ చ రథనేమౌ చారాః సమర్పితా ఏవమేవాస్మిన్నాత్మని సర్వాణి భూతాని సర్వే దేవాః సర్వే లోకాః సర్వే ప్రాణాః సర్వ ఏత ఆత్మానః సమర్పితాః”యని (బృహ. ౨ । ౫ । ౧౫).

ఇఁక ముండకోపనిషద్వ్యాఖ్యానమగు ప్రశ్నోపనిషత్తునందు నీసత్యరథ మిట్లుపదేశింపఁబడియున్నది.—

“అరా ఇవ రథనాభౌ ప్రాణే సర్వం ప్రతిష్ఠితమ్। ఋచో యజూగ్షి సామాని యజ్ఞః క్షత్త్రం బ్రహ్మచ”యని.

ఇటులనే కౌషీతకి బ్రాహ్మణోపనిషత్తునందు నింద్ర ప్రతర్దనాఖ్యాయిక యందు నీరథమిట్లు నిర్వచింపఁబడియున్నది-

"తద్యథా రథస్యారేషు నేమిరర్పితా నాభావరా అర్పితా ఏవమేవైతా భూతమాత్రాః ప్రజ్ఞామాత్రాస్వర్పితాః ప్రజ్ఞామాత్రాః ప్రాణే అర్పితాః స ఏష ప్రాణ ఏవ ప్రజ్ఞాత్మా"యని (కౌ. షీ. 3।౮). ఇచటఁ బ్రాణశబ్దము బ్రహ్మపరమన సత్య పరమే యని సుస్పష్టము.

ఇట్లు రథ దృష్టాంతమునఁ 'సత్యమును' దెలియజెప్పి యంతిమశ్లోకముచే నాసత్యము సర్వవ్యాపకమగు బ్రహ్మమే యని యిట్లు నిర్వచింపఁబడినది.—

" బ్రహ్మైవేదమమృతం పురస్తాద్బ్రహ్మ పశ్చాద్బ్రహ్మ దక్షిణతశ్చోత్తరేణ। అధశ్చోర్ధ్వంచ ప్రసృతం బ్రహ్మైవేదం విశ్వమిదం వరిష్ఠ"మ్మని ॥ముం. ౨।౨।౧౨.

డానంజేసి యీరథము బ్రహ్మరథమనికూడఁ జెప్పఁబడుచున్నది. ఇంతియకాదు- ప్రశ్నోపనిషత్తునందలి యాఱవ ప్రశ్నమునందలి యైదవ మంత్రమునందిట్లు రథము నిర్వచింపఁబడి, యేడవమంత్రముచే బ్రహ్మజ్ఞాన ముపసంహారము చేయుటచే నియ్యది బ్రహ్మరథ మనఁబడుచున్నది. అదెట్లన—

"అరా ఇవ రథనాభౌ కలా యస్మిన్ప్రతిష్ఠితాః। తం వేద్యం పురుషం వేద యథా మా వో మృత్యుః పరివ్యథా ఇతి॥ ప్రశ్న ౬।౬॥

తాన్వా చైతాన్ దేవాహమేతత్పరం బ్రహ్మవేద నాతఃపరమ స్తీతి. యని ॥ ప్రశ్న ౬ । ౭ ॥

ఇట్లు రెండవ ముండకమున రెండవఖండము రథదృష్టాన్త పురస్సరముగ సత్యమును బ్రహ్మమును బోధించుచున్నది.

ఇఁక మూఁడవముండకమున ప్రథమఖండమునఁబూర్వమునం దుపదేశింపఁబడిన సత్యాఖ్యబ్రహ్మమును దెలిసికొనుటకు సాధనముల నుపదేశించుచు నందు సత్యముయొక్క ప్రాశస్త్యమును బోధింప నీరెండు మంత్రములు నుపదేశింపఁబడియున్నవి—

"సత్యేన లభ్య స్తపసా హ్యేష ఆత్మా సమ్యక్ జ్ఞానేన బ్రహ్మచర్యేణ నిత్యమ్ । అ న్తఃశరీరే జ్యోతిర్మయోహి శుభ్రోయం పశ్యన్తి యతయః క్షీణదోషాః॥ (ముం. 3 । ౧ । ౫).

సత్యమేవ జయతే నానృతం సత్యేన పన్థా వితతో దేవయానః । యేనాక్రమ న్త్యృషయో హ్యాప్తకామా యత్ర తత్సత్యస్య పరమం నిధానమ్"॥ (ముం. 3 । ౧ । ౬).

ఈ యీఱవమంత్రమునందు— 'సత్యమేవ', 'సత్యేన' 'సత్యస్య పరమం నిధానం' అని సత్యశబ్దము ప్రత్యయభేదముచే మూఁడుమారు లుచ్చరింపఁబడియున్నది. ఇఁక నీఖండమునందలి తరువాత నాలుగు మంత్రములును రెండవఖండమునందలి మొదటి తొమ్మిది మంత్రములును సత్యముచే సత్యముయొక్క పరమంబగు నిధానమును బొందువానికిఁ గల్గు మహాఫలములను ప్రబోధించుచున్నవి. ఇట్లు అఙ్గిరసుఁడు శౌనకునకు జెప్పవలసిన బ్రహ్మవిద్యనంతయును జెప్పినటుల యుపనిషన్మాత యిట్లు ముల్లోకములకును సింహగర్జనముచేఁ బ్రకటింపుచున్నది.

"తదేతత్సత్య మృషిరఙ్గిరాః పురోవాచ" యని.

ముం. 3 । 2 । 11.

అనగా మహర్షియగు నఙ్గిరసుఁ డుపదేశముఁ జేసినట్టి యీసత్య మిదియే యని. అనఁగా— "ద్వే విద్యే వేదితవ్యే ఇతి హస్మ యద్బ్రహ్మ విదో వదన్తి పరాచైవాపరాచ" యని. చెప్పఁబడిన పరావిద్యయు నపరావిద్యయు నను రెండువిద్యలే సత్యమనునది. అట్టి సత్యము నాశ్రయించి యాచరించువాఁడే యిచట— 'సత్యమేవ జయతే' యను మహావాక్యమునందలి సత్యశబ్దవాచ్యుఁడు.

అట్టి సత్యశబ్దవాచ్యుడే 'జయతే' — ముల్లోకములను జయించును. 'నానృతం' — అనృతము సత్యముకంటె భిన్నమును సత్యవిరుద్ధమును సత్యవిదూరమునగున దెద్దియైనను. అట్టి యనృతము నాశ్రయించినవాడు 'న జయతే' ఇహలోకమునందే యించుకేనియుఁ బ్రయోజనమును బొందనేఱఁడు. ఇఁక పరలోకమున్నుగూర్చి చెప్పవలసిన విషయమే లేదు. అన నిహాపరముల రెండింటికిని నత్యంతము దూరమగుటయే కాక సర్వవిధముల భ్రంశమును జెందునని యర్థము.— ఇయ్యది ముండకోపనిషత్తుయొక్క పరమతాత్పర్యము.

ముండకోపనిషత్తునందలి యీఖండములును గొన్ని శ్లోకములను మూలముగాఁగల్గి తదితరములగు శ్లోకములన్నియు వ్యాఖ్యానముగాఁ బరగుచున్నవి. అట్టి మూలశ్లోకము లిచట ననాయాసముగాఁ దాత్పర్యమును జనువరులు గ్రహించుటకు సంగ్రహముఁ జేయఁబడుచున్నవి—

— ముండకోపనిషన్మంత్రాలను —

1. ఓమ్ – బ్రహ్మాదేవానాం ప్రథమః సంబభూవ విశ్వస్య కర్తా భువనస్యగోప్తా । సబ్రహ్మవిద్యాం సర్వవిద్యా ప్రతిష్ఠా మథర్వాయ జ్యేష్ఠపుత్రాయ ప్రాహ॥ ౧।౧।౧

2. అథర్వణే యాం ప్రవదేత బ్రహ్మాఽథర్వా తాం పురోవాచాఙ్గిరే బ్రహ్మవిద్యామ్।స భారద్వాజాయ సత్యవహాయ ప్రాహ భారద్వాజోఽఙ్గిరసే పరావరామ్॥ ౨

3. శౌనకోహవై మహాశాలోఽఙ్గిరసంవిధివదుపసన్నః పప్రచ్ఛ। కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతీతి॥ 3

4. తస్మై స హోవాచ । ద్వే విద్యే వేదితవ్యే ఇతి హస్మ యద్బ్రహ్మవిదోవదన్తి పరా చైవాపరా చ॥ ౪

5. తత్రాపరా ఋగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వవేదః శిక్షాకల్పో వ్యాకరణం నిరుక్తం ఛన్దో జ్యోతిషమితి। అథ పరా యయా తదక్షర మధిగమ్యతే॥ ౫

6. యత్త దద్రేశ్య మగ్రాహ్య మగోత్ర మవర్ణ మచక్షుః శ్రోత్రం తదపాణి పాదం । నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం తదవ్యయం యద్భూత యోనిం పరిపశ్యన్తి ధీరాః॥ ౬

7. యథోర్ణనాభిః సృజతే గృహ్ణతే చ యథా పృథివ్యామోషధయః సంభవన్తి । యథా సతః పురుషాత్కేశ లోమాని తథాక్షరాత్సంభవతీహ విశ్వమ్॥ ౧।౧।౭

8. తదేతత్సత్యం మన్త్రేషు కర్మాణి కవయో యాన్యపశ్యం
స్తాని త్రేతాయాం బహుధా సంతతాని । తాన్యాచరథ ని
యతం సత్యకామా ఏష వః పన్థాః సుకృతస్య లోకే॥ ౧-౨-౧

9. తపఃశ్రద్ధే యే హ్యుపవసన్త్యరణ్యే శాన్తా విద్వాంసో భైక్ష
చర్యాం చరన్తః । సూర్యద్వారేణ తే విరజాః ప్రయాన్తి
యత్రామృతః సపురుషో హ్యవ్యయాత్మా ॥ ౧-౨-౧౧.

10. పరీక్ష్యలోకాన్కర్మచితాన్బ్రాహ్మణో నిర్వేద మాయా
న్నాస్త్యకృతః కృతేన । తద్విజ్ఞానార్థం సగురుమేవాభి
గచ్ఛేత్ సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠమ్॥ ౧-౨-౧౨

11. తస్మై సవిద్వానుపసన్నాయ సమ్యక్ప్రశాన్తచిత్తాయ
శమాన్వితాయ । యేనాక్షరం పురుషం వేద సత్యం ప్రోవాచ
తాం తత్త్వతో బ్రహ్మవిద్యామ్ ॥ ౧ । ౨ । ౧౩

12. తదేతత్సత్యం యథాసుదీప్తాత్పావకాద్విస్ఫులిఙ్గాః ।
సహస్రశః ప్రభవన్తే సరూపాః । తథాఽక్షరాద్వివిధాః
సోమ్య భావాః ప్రజాయన్తే తత్ర చైవాపి యన్తి ॥౨-౧ । ౧

13. ఆవిః సంనిహితం గుహాచరం నామ మహత్పదమత్రైతత్
సమర్పితమ్ । ఏజత్ప్రాణన్నిమిషచ్చ యదేతజ్జానథ సద
సద్వరేణ్యం పరం విజ్ఞానాద్యద్వరిష్ఠం ప్రజానామ్॥ ౨।౨।౧

14. యదర్చిమద్యదణుభ్యోఽణు చ యస్మింల్లోకా నిహితా
లోకినశ్చ । తదేతదక్షరం బ్రహ్మ సప్రాణస్తదు వాఙ్మనః।
తదేతత్సత్యం తదమృతం తద్వేద్ధవ్యం సోమ్య విద్ధి॥ ౨।౨।౨

15. అరా ఇవ రథనాభౌ సంహతా యత్ర నాడ్యః స ఏషోఽ
న్తశ్చరతే బహుధా జాయమానః । ఓమిత్యేవం ధ్యాయథ
ఆత్మానం స్వస్తివః పారాయ తమసః పరస్తాత్ ॥ ౨।౨।౬

16. బ్రహ్మైవేదమమృతం పురస్తాద్బ్రహ్మ పశ్చాద్బ్రహ్మ
దక్షిణతశ్చోత్తరేణ । అధశ్చోర్ధ్వంచ ప్రసృతం బ్రహ్మై
వేదం విశ్వమిదం వరిష్ఠమ్ ॥ ౨।౨।౧౧

17. సత్యేన లభ్యస్తపసా హ్యేష ఆత్మా సమ్యగ్జ్ఞానేనబ్రహ్మ
చర్యేణ నిత్యమ్ । అన్తఃశరీరే జ్యోతిర్మయో హి శుభ్రో
యం పశ్యన్తి యతయః క్షీణదోషాః ॥ 3–౧–౫.

18. సత్యమేవ జయతే నానృతం సత్యేన పన్థా వితతో దేవ
యానః । యేనాక్రమన్త్యృషయో హ్యాప్తకామా యత్ర
తత్సత్యస్య పరమం నిధానమ్ ॥ 3–౧–౬.

19. తదేతత్సత్యమృషి రఙ్గిరాః పురోవాచ నైతదచీర్ణ
వ్రతోఽధీతే । నమః పరమ ఋషిభ్యో నమః పరమ
ఋషిభ్యః॥ 3–౨–౧౧.

— స త్య ర థ ము —

ఇంతవఱకును గ్రంథసందర్భముచే 'సత్యమేవ జయతే' యనుమహావాక్యార్థము సువ్యక్తముగాఁ దద్వ్యాఖ్యానమగు

ముండకోపనిషత్తాత్పర్య మొకింత సంక్షేపముగఁ బ్రదర్శింపఁ బడినది. మహావాక్యార్థమును సుగమముగఁ దెలియఁజేయు మూలశ్లోకములు పందొమ్మిది ప్రత్యేకముగాఁ బ్రదర్శింపఁ బడినవి. అందు పదునైదవవాక్య మిట్లు వరగుచున్నది.—


"అరా ఇవ రథనాభౌ సంహతా యత్రనాడ్యః స ఏషోఽన్తశ్చరతే బహుధా జాయమానః । ఓమిత్యేవం ధ్యాయథ ఆత్మానం స్వస్తివః పారాయ తమసః పరస్తాత్"ని.

ఏతద్వ్యాఖ్యార్థానువాదములుగ ప్రశ్నోపనిషత్తునందలి రెండవప్రశ్నమునందును నాఱవ ప్రశ్నమునందును గ్రమముగా నీ రెండు శ్లోకములును వినవచ్చుచున్నవి.—

"అరా ఇవ రథనాభౌ ప్రాణే సర్వం ప్రతిష్ఠితమ్ ।
ఋచోయజూగ్ంషి సామాని యజ్ఞః క్షత్త్రం బ్రహ్మచ॥
ప్రశ్న ౨ । ౬

"అరా ఇవ రథనాభౌ కలా యస్మిన్ప్రతిష్ఠితాః । తం వేద్యం
పురుషం వేద యథా మా వో మృత్యుః పరివ్యథా ఇతి"
ప్రశ్న. ౬ । ౬.

ఇంక నీ సత్య రథ మితరములగు నుపనిషత్తులందుఁ గూడ నుపదేశింపఁబడి యున్నదని చెప్పఁబడియె. ఇట్టి సత్య రథముచే గ్రహింపదగు నర్థము విపులమగుటచే నద్దానిఁ గరతలామలకముగఁ బ్రబోధింప సూత్రములు మాచేఁ బ్రవర్తింపఁ జేయఁబడినవి. అవ్వాని నిటఁ బొందుపఱచుచున్నారము.—



'सत्यमेव जयते'

★

— స త్య ర థః —

1. అథాత స్సత్యరథం వ్యాఖ్యాస్యామః ।
2. సత్యరథ స్త్వేష ధర్మరథో దేవరథో బ్రహ్మరథ ఇతి విజ్ఞాయతే ॥
3. అరా ఇవ రథనాభౌ ప్రాణే సర్వంప్రతిష్ఠితం । ఋచో యజూగ్ంషి సామాని యజ్ఞః క్షత్త్రం బ్రహ్మచ తస్యైవ వ్యాఖ్యానమ్ ।
4. తద్ధి బిందుద్వయ చతుర్వింశతి రేఖా వృత్తద్వయ చక్ర రూపమ్ ।
5. తత్ర పరిధిద్వయంతు మాయాశక్తి స్సదాశివా ।
6. బిందుద్వయం తూపనిషత్ ।

7. బిందుద్వయ పరిధిద్వయయోర్మధ్య ఏవ హ్యాకాశ ఇతి విజ్ఞాయతే।

8. తత్రాధ్యస్తా చతుర్వింశతి రేఖాకలాఽపి సదాశివా।

9. తద్భిన్న మధిష్ఠానం సదాశివమండల మితి సంకీర్త్యతే।

10. సైవ కలాసత్య కలే త్యపిచ।

11. సర్వేషా మప్యధిష్ఠానం సత్యం జ్ఞానమనన్తం బ్రహ్మేతి శ్రూయతే।

12. తస్యోపనిష దహరిత్యహమితి చ వాజసనేయినస్సమామనన్తి।

13. ఓమిత్యేతదితి సర్వేవేదా స్సర్వాణి తపాంసిచ।

14. స ఐక్షత బహుస్యాం ప్రజాయేయేతి।

15. చతుర్వింశతి రేఖా కలాఽభవత్।

16. సైవ చతుర్వింశత్యక్షరా గాయత్రీతి విజ్ఞాయతే।

17. అత్రకలా సదాశివా పరిధిస్సదాశివో మండలం సదాశివం బిందుస్సదాశివోఽతస్సర్వం సదాశివమితి విజ్ఞాయతే।

18. అతస్సర్వం ఖల్విదం సత్యం సదాశివం బ్రహ్మైవ।

19. తద్విజ్ఞానా దేవ తు పురుషార్థసిద్ధిః పురుషార్థసిద్ధిః॥

ఇతి నారాయణ స్మృతిః

★

— సత్య విగ్రహము —

ఇంతవఱకు భారతసంస్థానముచేఁ బ్రకటింపఁబడిన "The Constitution of India" యను గ్రంథముయొక్క ముఖపత్రమునందు దేవనాగరీ లిపిలో ముద్రింపఁబడిన "సత్యమేవ జయతే" యను ముండకోపనిషన్మహావాక్యార్థమును తదర్థము నభివ్యంజకమును జేయు సత్యరథచక్ర వ్యాఖ్యానమును సంక్షేపముగఁ బ్రదర్శింపఁబడియె. ప్రకృతమున నట్టి ముఖపత్రము నందు ముద్రింపఁబడిన "సత్యమేవ జయతే" యను మహా వాక్యమునకు నత్యంతసంనిహితముగ ముద్రింపఁబడిన సత్య విగ్రహముచే స్ఫురింపఁజేయఁబడు నర్థము నొకింతఁ బ్రదర్శించెదము. సత్యవిగ్రహస్వరూపము "సత్యమేవ జయతే" యను మహావాక్యమునకు నత్యంత సంనిహితముగ నొక పీఠము నొప్పుచున్నది. అట్టి పీఠమునందలి మధ్యభాగమున బిందుద్వయ చతుర్వింశతి రేఖావృత్తద్వయ చక్రరూపమగు సత్యరథము చిత్రింపఁబడియున్నది. ఈ సత్యరథమునే ధర్మరథమనియు దేవరథమనియు బ్రహ్మరథమనియును వేదములు వల్కుచున్నవి. ఇట్టి చక్రమునకు దక్షిణపక్షమున నొకయశ్వమును ఉత్తరపక్షమున నొక కామధేనువును జిత్రింపఁబడియున్నవి. ఇట్టి ప్రకల్పనముచే స్ఫురించు నర్థవిశేష మెద్దియన.—

సత్యరథముచే "సత్యంజ్ఞాన మనన్తం బ్రహ్మ"యను శ్రుతిచే ప్రతిపాదింపఁబడు బ్రహ్మము స్ఫురింపఁజేయఁబడును.

అశ్వము:— అశ్వముచే నట్టి బ్రహ్మము యొక్క మూర్తీభావమగు ప్రజాపతి స్ఫురింపఁజేయఁబడుచున్నాఁడు.

ఏలయన నశ్వము ప్రజాపతి దేవతాకము. వేయేల ప్రజాపతి సదృశమే యని వేదము లుద్ఘోషించుచున్నవి. అట్టి వేద ప్రబోధములలో నగ్రగణ్యము బృహదారణ్యకోపనిషత్తునందలి మూడవ యధ్యాయమునందలి, మొదటి బ్రాహ్మణమునందలి మొదటియనువాకము, – అదెద్దియన—

"ఉషా వా అశ్వస్య మేధ్యస్య శిరః। సూర్యశ్చక్షు ర్వాతః ప్రాణో వ్యాత్తమగ్నిర్వైశ్వానరః సంవత్సర ఆత్మాఽశ్వస్య మేధ్యస్య। ద్యౌః పృష్ఠ మన్తరిక్షముదరం పృథివీ పాజస్యం దిశః పార్శ్వే అవాన్తరదిశః పర్శవ ఋతవోఽఙ్గాని మాసా శ్చార్ధమాసాశ్చ పర్వాణ్యహోరాత్రాణి ప్రతిష్ఠా నక్షత్రాణ్యస్థీని నభో మాంసాని। ఊవధ్యం సికతాః సింధవో గుదా యకృచ్చ క్లోమానశ్చ పర్వతా ఓషధయశ్చ వనస్పతయశ్చ లోమా న్యుద్య న్పూర్వార్ధో నిమ్లోచ జ్జఘనార్ధో యద్విజృంభతే తద్విద్యోతతే యద్విధూనుతే తత్స్తనయతి యన్మేహతి తద్వర్షతి వాగేవాస్య వాక్॥ బృహ. ౩।౧।౧.

కామధేనువు;– కామధేనువన ముండకోపనిషత్తునందు నపరావిద్యయని నిర్వచింపబడిన – ఋగ్వేదము, యజుర్వేదము, సామవేదము, అథర్వవేదము, శిక్ష, వ్యాకరణము, కల్పము, నిరుక్తము, ఛన్దస్సుజ్యోతిషమనునవి. ఇయ్యది బ్రహ్మమువలన నిః శ్వాసములు బయలువెడలెనని మైత్రేయీ బ్రాహ్మణ ముపదేశించుచున్నది.—

"స యథార్ద్రైధాగ్నేరభ్యాహితస్య పృథగ్ధూమా వినిశ్చరన్త్యేవం వా అరేఽస్య మహతో భూతస్య నిశ్వసితమేత

ద్యదృగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వాఙ్గిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యానాన్యస్యైవైతాని నిశ్వసితాని" యని.

ఏతద్విషయమునే ముండకోపనిషత్తుగూడ నిట్లు ప్రదర్శించుచున్నది.

"తస్మాదృచః సామ యజూంషి దీక్షా యజ్ఞాశ్చ సర్వే క్రతవో దక్షిణాశ్చ। సంవత్సరశ్చ యజమానశ్చ లోకాః సోమోయత్ర పవతే యత్రసూర్య"యని ॥ ముం॥ ౨।౧।౬.

ఏతద్విషయమునే శ్రీకృష్ణభగవానులిట్లు నిర్వచించి యున్నారలు.—

"స హాయజ్ఞాః ప్రజాః సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః। అనేన ప్రసవిష్యధ్వ మేషవోఽస్త్విష్ట కామధుక్"ని. గీ॥ 3॥౧౦

ఇచ్చట 'ఇష్టకామధు'క్కన - మనయొక్క సకలాభీష్టముల నొసంగు కామధేనువని యర్థము. ఇచ్చట కామధేనువన యజ్ఞములను నవ్వానిని బోధించు వేదములు నని యర్థము.—

ఇయ్యది అశ్వము వలనను కామధేనువువలనను గ్రహింపబడవలసిన విశేషములు - ఇట్టి విశేషములవలన నీ పీఠమును బ్రహ్మపీఠమనియు ప్రతిష్ఠయనియుఁ జెప్పనగును.

సింహాత్రయము:— ఇఁక నీబ్రహ్మపీఠము నాధారముగఁ జేసికొని యాధేయముగ నొకే మూర్తిమంతముగ నగుపడునట్లు

సామరస్యముగ నలంకరింపఁబడిన మూఁడు సింహములతో నొప్పు విగ్రహ విశేషము చిత్రింపఁబడియున్నది. ఇట్టి ప్రకల్పనమువలన నన్యోన్యసామరస్యముగల మూఁడు విశేషములు చతుష్పాత్తులందు సింహములట్లు, ద్విపాత్తులగు నరులందు (Citizens) నప్రతిహతతేజముతో బ్రహ్మమువలన సృజింపఁబడినట్లు దప్పక స్ఫూర్తిగల్గును. అట్టి సింహత్రయము సృష్టి వైచిత్ర్యమునుబట్టి వైచిత్ర్యమును బొందుచు భారతీయౌన్నత్యమునకు జ్ఞాపకమగుచున్నది. అట్టి వైత్ర్యవిశేషమును శ్రుతి స్మృతి సదాచారప్రమాణాను ప్రాణితముగఁ బ్రదర్శింపుచున్నారము.

★

— సత్యవిగ్రహః —

1. అథాతః సత్యవిగ్రహం వ్యాఖ్యాస్యామః ।

2. భూర్భువస్సువరితి వా ఏతా స్తిస్రో వ్యాహృతయః ॥

3. తాసాము హస్మైతాం చతుర్థీం ॥ మాహాచమస్యః ప్రవేదయతే ॥ మహఇతి । తద్బ్రహ్మ । స ఆత్మా । స రథః । అఙ్గాన్యన్యా దేవతాః ॥

4. ప్రజాపతి ర్వా అశ్వః । యజ్ఞోవై కామధేనుః ॥

5. భూరితివా అయం లోకః । భువ ఇత్యన్తరిక్షం, సువరిత్యసౌ లోకః । మహఇత్యాదిత్యః । ఆదిత్యేన వావ సర్వే లోకా మహీయన్తే ॥

6. భూరితి వా అగ్నిః । భువ ఇతి వాయుః । సువరిత్యాదిత్యః । మహాఇతి చంద్రమాః। చంద్రమసా వావ సర్వాణిజ్యోతీగ్‌ంషి మహీయన్తే ॥

7. భూరితి వా ఋచః । భువ ఇతి సామాని । సువరితి యజూగ్‌ంషి । మహ ఇతి బ్రహ్మ । బ్రహ్మణా వావ సర్వే వేదా మహీయన్తే ॥

8. భూరితి వై ప్రాణః । భువ ఇత్యపానః । సువరితి వ్యానః ॥ మహ ఇత్యన్నం । అన్నేన వావ సర్వే ప్రాణా మహీయన్తే॥

9. అథాతః సగ్‌ంహితాయా ఉపనిషదం వ్యాఖ్యాస్యామః ॥

10. పంచస్వధికరణేషు । అధిలోక మధి జ్యౌతిష మధివిద్య మధిప్రజ మధ్యాత్మమ్ ॥

11. అథాధిలోకమ్ । పృథివీపూర్వరూపమ్ । ద్యౌ రుత్తర రూపమ్ । ఆకాశస్సన్ధిః । వాయుః సన్ధానం ॥

12. అథాధిజ్యౌతిషమ్ । అగ్నిః పూర్వరూపమ్ । ఆదిత్య ఉత్తర రూపమ్ । ఆపః సన్ధిః । వైద్యుతః సన్ధానమ్ ॥
అథాధి విద్యమ్ । ఆచార్యః పూర్వరూపమ్ । అన్తేవాస్యుత్తర రూపమ్ । విద్యాసన్ధిః । ప్రవచనగ్ సన్ధానమ్ ॥

14. అథాధిప్రజమ్ । మాతా పూర్వరూపమ్ । పితోత్తర రూపమ్ । ప్రజాసన్ధిః । ప్రజననగ్ సన్ధానమ్ ॥

15. అథాధ్యాత్మమ్ । అధరాహనుః పూర్వరూపమ్ । ఉత్తరాహనురుత్తరరూపమ్ । వాక్సన్ధిః । జిహ్వా సన్ధానమ్ ॥

16. తత్ర మృగేన్ద్రా అన్యోన్య సంశ్లిష్టాః ॥

17. త్రయో ధర్మస్కన్ధా యజ్ఞోఽధ్యయనం దానమితి ॥

18. త్రయో వర్ణా ద్విజాతయో బ్రాహ్మణః క్షత్రియో వైశ్య ఇతి ॥

19. త్రయ ఆశ్రమా బ్రహ్మచర్యం గార్హస్థ్యం సంన్యాసమితి ॥
20. మాత్రాశ్చ పాదా అకార ఉకార మకార ఇతి ॥
21. తథా తద్భర్గో ధియ ఇతిచ ॥
22. బ్రహ్మవిష్ణు మహేశ్వరా ఋషయః ॥
23. మహాకాళీ మహాలక్ష్మీ మహాసరస్వత్యస్తిస్రో దేవతాః ॥
24. త్రీణి ఛన్దాంసి గాయత్ర్యుష్ణిగనుష్టుబితి ॥
25. శ్రుతిః స్మృతిః సూత్రమితి ప్రస్థానాని ప్రస్థానాని ॥

ఇట్టి సింహత్రయముచే భారత పరిపూర్ణత్వద్యోతకములగు విశేషములు స్ఫూర్తికి వచ్చుచుండును. ఇట్టి విశేషము లన్నియును సర్వశబ్దవాచ్యములగు పరావిద్యయొక్కయు నపరావిద్యయొక్కయు వైచిత్ర్య విశేషములే యని వేఱఁజెప్పనక్కరలేదు. ఇట్టి పరాపరవిద్యావైభవమే బ్రహ్మవిద్యావైభవమనియును నద్యాదియే భారతీయౌన్నత్యమనియును భారతనరులకు (Citizens) నాదర్శముగాఁ బ్రబోధమును జేయు సత్యవిగ్రహము సర్వనరులకును బ్రతిక్షణమును నేమరుపాటులేకుండ బుద్ధియందు భాసింపఁజేయ 'ఒక రూపాయి' కాగితమునఁ జక్కగ ముద్రింపఁబడియున్నది. దానంజేసి యీసత్యవిగ్రహదర్శనమాత్రముచే భారతనరుల కెల్లరకును ముండకోపనిషత్ప్రామాణ్యమును నద్దానియందుఁ బ్రదర్శింపఁబడిన బ్రహ్మవిద్యా వైభవమగు బ్రహ్మవిద్యా సంప్రదాయౌన్నత్యమును పరాపర విభాగముచే నొప్పు బ్రహ్మవిద్యయొక్క విశేషమును బ్రదర్శించుటయే భారతసంస్థానముయొక్క పరమతాత్పర్యమని చెప్పి[illegible]యును. కావున నట్టి యాదర్శముతో భారతనరులెల్లరును త్రికరణశుద్ధిగ నెల్లకాలములందును వర్తింపుచు

నైహికాముష్మిక నిశ్శ్రేయసములఁ బడయుదురుగాక !

జన్మనా జాయతే జన్తుః కర్మణా జాయతే నరః ।
విద్యావశాద్భవేద్విప్ర స్సత్యజ్ఞానేన సర్వవిత్ ॥
మాతృవత్పరదారాంశ్చ పరద్రవ్యాణి లోష్టవత్ ।
ఆత్మవత్సర్వభూతాని యః పశ్యతి స సత్యవిత్ ॥
అహింసా సత్యమస్తేయం శౌచమిన్ద్రియనిగ్రహః ।
ఏతం సామాసికం ధర్మం చాతుర్వర్ణ్యేష్వబ్రవీన్మనుః ॥

"స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం । సత్యేన మార్గేణ మహీం మహీశాః । గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం । లోకాః సమస్తాః సుఖినో భవన్తు" ॥

ఇతి నారాయణ స్మృతిః

★

From

THE SECRETARY,
Sree Vidya Sankara Bhavanam,
GUNTUR.

కస్తూరిబా ప్రెస్ గుంటూరు.